కర్నూలు । నంద్యాల
వార్త
9 జూలై, 2023 ఆదివారం పేజీలు 4

# కనకదుర్గమ్మ అమ్మవారికి శ్రీశైలదేవస్థానం తరుపున సారె సమర్పణ

**శ్రీశైలంప్రాజెక్టు,జులై8,ప్రభాతవార్త :** విజయవాడ ఇంద్రకీలాద్రి పై వెలసిన శ్రీకనకదుర్గఅమ్మవారికి ఆషాడమాసం సందర్భంగా శనివారంనాడు ఉదయం శ్రీశైల దేవస్థానం తరుపున సారె సమర్పించడం జరిగింది.సంప్రదాయబద్దంగా జరిగిన ఈ కార్యక్రమములో అమ్మవారికి పటుచీర,పూలు,పలు రకాల ఫలాలు గాజులు మొదలైనవి సమర్పించబడ్డాయి.అదే విధంగా శ్రీమల్లేశ్వరస్వామివారికి అక్కడి ఆలయప్రాంగణములోని గణపతిస్వామివారికి,కుమారస్వామి వారికి కూడా పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.ఈ మేరకు శ్రీశైలదేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి దంపతులు, దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న దంపతులు,మండలి సభ్యులు ఈ సారెను సమర్పించారు.కార్యక్రములో ఆలయ విభాగ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం.హరిదాసు,



అమ్మవారి ప్రధానార్చకులు మార్కెండేయశాస్త్రి,సహాయ సంపాదకుడు కె.సత్యబ్రహ్మాచార్య తదితర సిబ్బంది కూడా పాల్గొన్నారు. కాగా సారెతో కనకదుర్గ అమ్మవారి ఆలయానికి చేరుకున్న వీరికి దుర్గామల్లేశ్వర దేవస్థానం కార్యనిర్వహణాదికారి ధర్బముళ్ళ భ్రమరాంబ,ఆ దేవస్థాన: ధర్మకర్తల మండలి సభ్యులు, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద్‌శర్మ,ఉప కార్యనిర్వహణాదికారి గురుప్రసాద్,సహాయ కార్యనిర్వహణాదికారి చంద్రశేఖర్ తదితరులు స ంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.అనంతరం దేవస్థానం తరుపున అమ్మవారికి సారె,స్వామివార్లకు వస్త్రాలు సమర్పించడం జరిగింది.తరువాత ఈ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు,కార్యనిర్వహణాదికారి, ధర్మకర్తలమండలి సభ్యులను శ్రీదుర్గామల్లేశ్వరస్వామివారు దేవస్థాన వారు వేదాశీర్వచనంతో శేషవస్త్రాలు,ప్రసాదాలు,అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.చివరగా ఈ దేవస్థానం తరుపున కూడా దుర్గామల్లేశ్వరస్వామిదేవస్థానం వారికి శేషవస్త్రాలు,ప్రసాదాలను కూడా అందజేయడం జరిగింది.



- కష్టాల్లో ఖరీఫ్ సాగు.. నింగి నిండా ఆశల మేఘాలు..
- దోబూచులాడుతున్న మేఘాలు..
- కరుణించని వరుణుడు.. బోర్లలో అడుగంటిన నీరు..
- బీళ్లుగా పంట భూములు..చతికిల పడ్డ రైతు..

# జాలిలేని మేఘమాల..!

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడిచింది. చినుకు జాడ కనిపించడం లేదు.. గత వారం రోజుల నుంచి మేఘాలు దట్టంగా ఆవరిస్తున్నా నీటిబొట్టు కురవడం లేదు.. అంతేకాక మబ్బులు రైతన్నను మభ్యపెడుతున్నాయి..గతంలో ఎన్నడూ లేని విధంగా నీటి వనరులు పూర్తిగా అడుగంటాయి. చెరువులు, బోర్ల కింద చేసిన సాగు గణనీయంగా తగ్గిపోయింది. ఈ ఏడాదైనా వర్షాలు కురువకపోతాయా.. మరలా మంచిరోజులు రాకపోతాయా అన్న ఆశతో ఎదురు చూస్తున్న రైతులలో చినుకు జాడ లేకపోవడంతో సర్వత్రా ఆందోళన మొదలైంది.. వర్షాలు సకాలంలో కురిస్తే చెరువులు, బోర్లలోకి నీరు చేరి భూగర్భ జలాలు వృద్ధి చెందేవి. కానీ ఇంతవరకు ఆ పరిస్థితులు కానరావడం లేదు.. దీంతో రైతన్న చతికిల పడుతున్నాడు..

“గుక్కెడు నీటి కోసం జనాలే కాదు..పొలాలూ ఎదురు చూస్తున్నాయి.. బీటలు వారిపోతున్నాయి.. నింగినిండా ఆశల మేఘాలు కమ్ముకుంటున్నాయి.. పలకరించి కురువకుండా వెళ్లిపోతున్నాయి.. అన్నదాతలను అంతులేని దు:ఖంలో ముంచేస్తున్నాయి..ఊరిస్తున్న మేఘాలను చూస్తూ జాలిలేని మేఘమాలా కరుణించవా అంటూ వేడుకుంటున్నారు..” “నైరుతి పవనాలపై గంపెడాశలు పెట్టుకున్న అన్నదాతకు ఆక్రందనే మిగిలేలా ఉంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు దాటినా నేటికీ వర్షాలు కురువడం లేదు.. ఫలితంగా సాగుపై రైతులు ఆశలు వదులుకుంటున్నారు. అన్నదాతకు అండగా ఉండేందుకు గతంలో విత్తన సరఫరాలో ఏర్పడిన లోటుపాట్లను సరిచేసి ప్రభుత్వం అవసరం మేరకు విత్తనాలను పంపిణీ చేసింది. కానీ చినుకు జాడ లేక రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తు చతికిల పడుతున్నాడు”..ఏటా ఖరీఫ్ సాగులో అన్నదాతలకు నష్టాలే మిగులుతున్నాయి..వర్షాలు సకాలంలో కురువక, కురిసినా దిగుబడులు ఆశించిన మేర రాకా కన్నీళ్ల సేద్యంగా మారుతోంది..అయినా అన్నదాతలు సాగు విషయంలో మాత్రం వెనుకడుగు వేయడం లేదు..ఈ ఏడాదైనా పంట చేతికి రాకపోతుందానే కొండంత ఆశతో ముందుకు ‘సాగు’తున్నారు..ఈ ఏడాది అరకొరగా పడిన వర్షాలతో దుక్కులు, విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు వరుణుడి కరుణ కోసం మేఘాల వైపు ఎదురు చూస్తున్నారు..

కోసిగి, ప్రభాతవార్త :

# చల్లా కుటుంబంలో మళ్లీ విబేధాలు

**- అవుకు పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు**

**- పోలీసుల చొరవతో సద్దుమణిగిన గొడవలు**



2లో

వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం ఎదుట ఘర్షణ పడుతున్న చల్లా శ్రీలక్ష్మి వర్గీయులు,ఎంపిపి చల్లా రాశేఖర్‌రెడ్డి వర్గీయులు

**అవుకు,జూలై8,ప్రభాతవార్త:** దివంగత మాజీ ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి కుటుంబంలో మళ్లీ విబేధాలు నెలకొన్నాయి.శనివారం చల్లా పార్టీ కార్యాలయం నందు అవుకు జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి మరియు అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డిల వర్గాలు ఒకరి పై మరొకరు దాడులు చేసుకున్నారు.రెండు వర్గాల అనుచరులు పరస్పరం వ్యతిరేకంగా గొడవలకు దిగారు.దీంతో అవుకు పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి శాంతిభద్రతలకు భంగం కలగకుండా పరిస్థితిని పోలీసులు అదుపు చేశారు.చల్లా చిన్న కుమారుడు చల్లా భగీరథరెడ్డి అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే.అప్పటి నుంచి చల్లా కుటుంబంలో విబేధాలు మొదలయ్యాయి. చల్లా వర్గం రెండు వర్గాలుగా విడిపోయి చల్లా శ్రీలక్ష్మికి మరియు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తూ వచ్చారు.దీంతో రెండు వర్గాలుగా విడిపోయి చల్లా కుటుంబం వేరు వేరుగా వైసీపీ పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నారు.అయితే వీరి మధ్య గొడవ మరింత పెరిగి పరస్పరం కొట్టుకునే విధంగా ఏర్పడింది.చల్లా కుటుంబంలో చాలా రోజుల తరువాత మళ్లీ గొడవలు రావడంతో అవుకు మండలంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.ఈ గొడవలకు కారణం గత రెండు రోజుల క్రితం ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో చల్లా కుటుంబాన్ని కించపరిచే విధంగా మాట్లాడినట్లు అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి

**అతిసారాతో అతాలకుతలమవుతున్న**

# కడమలకాల్వ

**- నేటికి 70 మంది అసుపత్రిలో చేరిక**

**- అతిసారా మూలాలు కనుగోనేందుకు గ్రామాల్లో డిఎంఅండ్‌హెచ్‌ఓ పర్యటన**



2లో

**బండిఆత్మకూరు, జూలై 8, ప్రభాతవార్త:** వర్షాలకాలం రాకముందే అతిసారా వ్యాధులు ప్రభలడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందులో బండిఆత్మకూరు మండలంలోని కడమలకాల్వ గ్రామంలో గత పదిరోజుల నుండి వాంతులు, వీరేచనాలు అధికమయి తీవ్ర అస్వస్థతకు గురై సుమారు 70 మంది ప్రభుత్వ, ప్రైవేట్ అసుపత్రుల్లో మెరుగైన వైద్యం కోసం వెళ్తున్నారు. అతిసారా వ్యాధిపై స్పందించిన జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ శనివారం కడమలకాల్వ గ్రామంలో పర్యటించి అతిసార మూలాలు కనుగునేందుకు ప్రయత్నిస్తున్నారు. గతంలో గ్రామంలో ఎపిడమిక్ టీమ్ పర్యటించి నీటి నమూనాలు సేకరించి పరీక్షల్లో నీటిలో కలుషితం లేదని రిపోర్టు ఇచా ్చరు. కానీ అతిసారా వ్యాధులు తగ్గకపోగా రోజు రోజుకు 5 నుంచి 8 మంది అతిసార వ్యాధుల బారీనపడుతన్నారని డిఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ ఏపిడమిక్ టీమ్ గ్రామంలో మరోసారి పర్యటించి నీటి నమూనాలు మరోసారి ల్యాబ్‌కు పంపామన్నారు. ప్రజా ప్రతినిధులు, డాక్టర్లు, గ్రామంలో వైద్యశిబిరం 24 ఏర్పాటు చేసి ప్రజలకు వ్యాధి లక్షణాలు కనిపిస్తే వైద్యం అందిస్తున్నారు. వ్యాధి లక్షణాలు ఎక్కువ ఉంటే నంద్యాల ఆసుపత్రులకు పంపుతున్నారు. గ్రామంలో అత్యవసరం కోసం 108 వాహనాలు ఉంచామన్నారు. డిఎంహెచ్‌ఎంఓ వెంట డాక్టర్ల బృందం, డాక్టర్ వినయ్, డా.కాంతరావు, డా.దినేష్, డా.అనిత వైద్యసిబ్బంది గ్రామంలో ఇంటింటికి వెళ్లి వ్యాధి లక్షణాలు ఉన్నాయో లేదో గ్రామస్థులను అడిగితెలుసుకున్నారు. గ్రామంలో అతిసార వ్యాధి ప్రభలడానికి కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

**గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంవైఖరితో**

# విద్యార్థినీల తీవ్రఅస్వస్థలు

**పగిడ్యాల, జూలై 8,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో శనివారం 8వతరగతి ప్రవేశపరీక్ష నిర్వహించే విద్యార్థినీల పరీక్షకు హాజరుకావడంతో గురుకులపాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ నిర్లక్ష్యంగా వైఖరివల్ల పరీక్షకు హాజరైన విద్యార్థినీలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారనీ సిపిఎం నాయకులు ఎం. నాగేశ్వరరావు పక్కీర్ సాహెచ్, బేస్త రాజు, గోపాలకృష్ణ, విమర్శించారు. విద్యార్థినీలు వారి తల్లిదండ్రులు ఇబ్బందులను పరిశీలించాము. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మిగిలిపోయిన సీట్లకోసం ప్రవేశపరీక్ష వచ్చిన విద్యార్థినీలు 10గంటలు దాటిని పాఠశాలలోకి అనుమతించకపోవడంతో పగిడ్యాల రోడ్డు వచ్చిపోయే వాహనాలతో విద్యార్థినీలు ఇబ్బందులకు గురయ్యారన్నారు. వీరి సమస్యను పరిశీలించి పెద్ద ఎత్తన నిరసనతోపాటు నినాదాలు చేయడంతో స్పందించి పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలను పాఠశాలలోకి అనుమతించారన్నారు. 10గంటలు అయినప్పటికీ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంకారణంగా



# ఇంటి ముంగిటకే ప్రభుత్వ పథకాలు : మంత్రి గుమ్మనూరు

**- గడప గడప కార్యక్రమంలో మంత్రి గుమ్మనూరు జయరాం**

**హాలహర్వి,జూలై 8,ప్రభాతవార్త :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల ముంగిటకే పథకాలను చేర్చి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం మండల పరిధిలోని గూళ్యం సచివాలయం-2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి జయరాం గ్రామానికి వచ్చిన సందర్భంగా మహిళలు,వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి గుమ్మనూరు జయరాం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలు ఎలా లబ్దిపొందాలో ప్రజలకు వివరించారు. ఎన్నికల హామీలను భగవద్గీత,బైబిల్, ఖురాన్‌లా భావించి సిఎం జగన్ ముందుకు సాగుతున్నారన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఇటీవల ప్రకటించిన వైఎస్సార్ ఉచిత పంటల భీమా కింద హాలహర్వి మండలంలో 6500మంది రైతులకు గాను రూ.15.62కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉచిత పంటల భీమా ద్వారా నష్టపోయిన ప్రతి



రైతును సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదుకున్నారన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. రైతులు,చేనేతలు,పొదుపు సంఘం మహిళలు, విద్యార్థులు,వికలాంగులు,వితంతువులు,వృద్దులు,ఆటో డ్రైవర్లు,45సం॥లు నిండిన మహిళలు తదితర అన్ని వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. నిరుద్యోగులకు సచివాలయ వ్యవస్థ ద్వారా పెద్దసంఖ్యలో ఉద్యోగాలు కల్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామాల్లో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే వెంటనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. బళ్లారి రోడ్డు నుంచి కామినహాల్ గ్రామం వరకు రూ.1కోటితో రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. అలాగే ప్రభుత్వం ఒక్కొక్క సచివాలయానికి రూ.20 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులతో గ్రామాల్లో సిసిరోడ్లు,డ్రైనేజీ కాలువలు తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెట్టికంటెమ్మ,జడ్పిటిసి లింగప్ప,వైసిపి మండల కన్వీనర్లు భీమప్పచౌదరి,వీరేష్, చింతకుంట సర్పంచ్ సద్దాంహుస్సేన్,సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు,ఎంపిడిఓ ఆంటోని,బాపురం మాజీ సర్పంచ్ నాగేంద్ర,వైసిపి నాయకులు తిప్పరెడ్డి,వెంకటేష్,రాముడు,నెట్టప్ప,ప్రహ్లాద్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ఈరన్న,సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న తులసిరెడ్డి టిడిపిలోకి చేరిక

**-రెండు దశాబ్దాలుగా మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి వెంట...**

**-గత రెండు సంవత్సరాలుగా వైసీపీకి దూరం...**

**-నెల్లూరులో నారా లోకేష్ యువగళం పాదయాత్రలో చేరిక**



**నంద్యాల, జూలై 8, ప్రభాతవార్త:** నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ న్యాయవాది, మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డికి ప్రధాన అనుచరునిగా వున్న తాతిరెడ్డి తులసీరెడ్డి టిడిపిలో చేరేందుకు ఈనెల 12న చేరేందుకు ముహుర్తం ఖరారు అయింది. దీంతో భారీ ఎత్తున తులసిరెడ్డి అభిమానులు నెల్లూరుకు వెళ్లెందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర నెల్లూరులో జరుగుతుండడంతో ఆయన సమక్షంలో చేరేందుకు ఏర్పాట్ల అన్ని పూర్తిచేసుకున్నట్లు తెలుసో ్తంది. సుమారు 200 వాహనాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు వెళ్తున్నట్లు అనధికార సమాచారం. వివరాల్లోకి వెళ్లితే తులసిరెడ్డి దాదాపు 30 సంవత ్సరాలుగా నంద్యాల పట్టణంలో న్యాయవాదిగా కొనసాగుతున్నారు. ఈక్రమంలో ప్రజలతో ఎల్లప్పుడు సత్స సంబంధాలు కలిగి ఉన్నారు. ఈక్రమంలో ప్రజలు అభిమానంతో తులసిరెడ్డి సర్పంచ్‌గా కొత్తపల్లె గ్రామంలో గెలిచారు. అయితే 2002 సంవత ్సరంలో శిల్పామోహన్‌రెడ్డి నంద్యాల నియోజకవర్గంలో రాజకీయ అరంగ్రేటం చేయడంతో ఆయన వెంట తులసిరెడ్డి నడిచారు. ఈక్రమంలో శిల్పామోహన్‌రెడ్డి ఎమ్మెల్యేగా 2004, 2009, 2014 ఎమ్మెల్యేగా పోటీచేయడంతో శిల్పా గెలిచేందుకు శక్తివంచన లేకుండా కృషిచేశారు. 2017లో నంద్యాలకు జరిగిన ఉప ఎన్నికల్లో కూడ శిల్పా వెంట నడిచారు. తరువాత 2019లో శిల్పామోహన్‌రెడ్డి కుమారుడు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి గెలుపుకు కృషిచేశారు. ఈక్రమంలో దాదాపు రెండు దశాబ్దాలకు పైగా శిల్పా కుటుంబానికి విధేయునిగా ఉన్న తులసిరెడ్డికి ఏమి జరిగిందో తెలియదు కానీ తులసిరెడ్డిని శిల్పాకుటుంబం దూరంగా ఉంచినట్లు సమాచారం. దీంతో తులసిరెడ్డితో పాటు ఆయన అభిమానులు కూడ ఈవిషయాన్ని జీర్ణించుకోలేకపోయారు. దీంతో అత్మాభిమానంతో తులసిరెడ్డి శిల్పా కుటుంబానికి గత రెండు సంవత ్సరాల నుంచి దూరంగా ఉంటున్నట్లు సమాచారం. 2లో

# ప్రజల గుండె చప్పడు రాజశేఖర్‌రెడ్డి - ఎమ్మెల్యే కాటసాని



**బనగానపల్లె,జూలై8,ప్రభాతవార్త:** దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండె చప్పుడుగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు.శనివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తన నివాసం వద్ద దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన తనయుడు,నియోజకవర్గ వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి,వైసీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని వైఎస్ తీసుకువచ్చారని గుర్తు చేశారు.పేద కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా ఉన్నత చదువులు చదవాలని,ఉన్నత ఉద్యోగాలు పొందాలనే లక్ష్యంతోనే ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకం,108 వాహనం,రైతులకు ఉచిత కరెంట్ తదితర పథకాలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గుర్తు చేశారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్నారని అభినందించారు. స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మన నుండి దూరమై 14 సంవత్సరాలైన కూడా ప్రజల గుండెల్లో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన గుర్తు చేసుకున్నారు.పేదల కుటుంబాలకు వైఎస్ ఒ క దేవుడిగా అభివర్ణించారు.జగన్‌మోహన్‌రెడ్డి క్షేత్రస్థాయిలో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేటట్లు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అధిక స్థానాలతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్,బనగానపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెనమ్మ, మండల జెడ్పీటీసీ సభ్యురాలు సుబ్బలక్షమ్మ, బనగానపల్లె పట్టణ గ్రామ పంచా యతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ,భానుముక్కల పరపతి సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు,వైసీపీ నాయకులు అబ్దుల్ ఫైజ్,అత్తార్ జాహీద్‌హుస్సేన్, ఈసారి ఎల్లయ్య,సూరా కిషోర్,యాగంటిపల్లె బండి బ్రహ్మానందరెడ్డి,కైప మొదుళ్ల ప్రతాప్‌రెడ్డి, టంగుటూరు హనుమంతరెడ్డి,లింగాల పెద్దశివారెడ్డి,నందివర్గం శేఖర్‌రెడ్డి,మెటిక్యాల నారాయణ, కొట్టె రవి,రామతీర్థం సర్పంచ్ సురేష్ నాయుడు,గోవిందిన్నె బండికారి వెంకటయ్య,మధుసూదన్,డాక్టర్ మహమ్మద్ హుస్సేన్,జిల్లెల్ల శంకర్‌రెడ్డి, 6వవార్డు మెంబర్ కుమ్మరి సురేష్,ఎంపిటిసి వెంకటసుబ్బయ్య,పోలూరు కృష్ణ,నాగేంద్ర,మద్దయ్య,సైకిల్‌షాపు మహబూబ్ వలి,బిగాల వెంకటసుబ్బయ్య,కృష్ణారెడ్డి,వితలాపురం వీరారెడ్డి, సాధనగిరి నాగార్జునరెడ్డి,నర్ల మదన్‌మోహన్‌రెడ్డి, సుంకరి సుధాకర్,ఎస్.శివారెడ్డి, చిన్నస్వామి, శివశంకర్‌రెడ్డి,సునార్ ఇగ్బాల్,తూర్పింటి శ్రీనివాసరెడ్డి,కోడూరు రామచంద్రారెడ్డి,గుడ్‌మార్నింగ్ హోటల్ అధినేత సజ్జాద్ హుస్సేన్,మెట్టుపల్లె రమణ,కార్పెంటర్ల యూనియన్ సభ్యులు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ పుణ్యమే పులికనుమ ప్రాజెక్ట్

**- టిడిపి నేతలని అన్నీ అబద్దాలే - ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం,జూలై 8,ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పుణ్యమే పులికనుమ ప్రాజెక్ట్ అని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.శనివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.మందుగా ఎంఎల్ఏకు గ్రామానికి చెందిన నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాఘవేంద్ర సర్కిల్‌లో ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పులికనుమ ప్రాజెక్ట్‌ను తానే తీసుకువచ్చినట్లు తిక్కారెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.కోసిగి గ్రామ ప్రజలకు సాగు,తాగునీరు అందించడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులను ఇచ్చినట్లు తెలిపారు.నియోజకవర్గంలో 6650



ఎకరాలకు సాగునీరు అందించాడానికి రూ.70 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి,మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ భీమయ్య,ఎస్ఐలు వేణుగోపాల్‌రాజు,కిరణ్‌బాబు,రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మేనిఫెస్టో ప్రచార పర్వానికి**

# తాత్కాలిక బ్రేక్

**- 38వ వార్డులో అర్థంతరంగా మాజీ మంత్రి పర్యటన రద్దు - పిలువకుండా చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అగ్రహం..**

**- టిడిపి అదిష్టానం అదేశాలతో పర్యటన రద్దు**

**నంద్యాల, జూలై 8, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణ శివారులో ఉన్న 38వ వార్డు అయిన వైయస్ఆర్ నగర్‌లో శనివారం చేపట్టాల్సిన మాజీ మంత్రి ఫరూక్ పర్యటన రద్దుకావడం నంద్యాల నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. టిడిపి అదినాయకత్వం అదేశాలతోనే చివరి నిమిషంలో మాజీమంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఎవి సుబ్బారెడ్డి కలిసి వెళ్తున్న టిడిపి మేనిఫెస్టో ప్రచార యాత్రకు తాత్కాలికంగా వాయిదా పడింది. ఇందుకు కారణంగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అదిష్టానానికి ఫిర్యాదు చేయడంతోనే వీరి యాత్రకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్లితే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల మీని మేనిఫెస్టోను విడుదల చేసిన సంగతి తెలిసింది. ఈమేనిఫెస్టోలో ఉన్న అంశాలు ప్రజల్లోకి చేరవేసేందుకు టిడిపి నాయకులు కృషిచేయాలని పార్టీ అదిష్టానం అదేశించింది. ఈక్రమంలో మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆయన తనయుడు ఎన్ఎండి ఫిరోజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఎవి సుబ్బారెడ్డి నంద్యాల పట్టణంలో ప్రతివార్డులో తిరిగేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈక్రమంలో టిడిపి నంద్యాల ఇంచార్జిగా ఉన్న భూమా బ్రహ్మానందరెడ్డికి సమాచారం ఇవ్వకుండా పర్యటన చేపట్టినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. ఈక్రమంలోనే క్రితం రోజు 1వ వార్డులో మాజీమంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎవి సుబ్బారెడ్డి, ఎన్ఎండి ఫిరోజ్‌లు కలిసి ప్రజల్లోకి వెళ్లారు. దీంతో భూమా బ్రహ మ్మనందరెడ్డి ఈవిషయంలో అగ్రహంతో అదిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అంతేకాక శనివారం 38వ వార్డులో పర యటన చేపట్టేందుకు మాజీ మంత్రి ఫరూక్ ఈవార్డుకు చెందిన టిడిపి నాయకుడు తాటికొండ బుగ్గరాముడు అధ్వర్యంలో చెపట్టారు. అయితే టిడిపి అధిష్టానం నేరుగా మాజీ మంత్రి ఫరూక్‌కు పర్యటన నిలిపివేయాలని అదేశాలు ఇవ్వడంతో పర్యటన రద్దయినట్లు తెలుసో ్తంది.

# పేదల సేవలో తరిస్తు వాసగిరి రత్నమ్మ సేవా ట్రస్టు

## 360 మందికి వైద్య పరీక్షలు 36మంది ఉచిత అపరేషన్‌కు రెఫర్

**కోవెలకుంట్ల , జూలై 8,ప్రభాతవార్త :** నేటి సమాజములో సేవ చేయాలనే తపన చాలా తక్కువ మందిలో కనిపిస్తుంది ఒక వేల సేవ చేసిన ఏదో అశించి చేస్తున్నారు కాని ఇక్కడ వాసగిరి దంపతులు వాసగిరిశోబారాణి, సాయికృష్ణమూర్తిలు ఎలాంటిది అశించకుండ సొంత డబ్బులతో పేదల సేవలో తరిస్తున్నారని రాష్ట్ర మైనరు ఇరిగేషన్ చైర్మన్ కర్రగిరిజ అన్నారు. శుక్రవారము కోవెలకుంట్ల పట్టణంలో సెంట్ జోషఫ్ పాఠశాలల్లో వాసగిరి రత్నమ్మ సేవా ట్రస్టు అద్వర్యంలో వాసగిరి ద ంపతులు వాసగిరిభోభారాని, వాసగిరిసాయికృష్ణమూర్తి అర్థిక సహాకారముతో మెగా కంటి వైద్య శిబిరము నిర్వహించారు ఇందులో నంద్యాల ప్రభుత్వం అసుపత్రి వైద్యులు డాక్టరు మాదవి లత వైద్య పరీక్షలు ఈ శిబిరము 360మంది వైద్యపరీక్షలు చేశారు.ఇందులో 36మందికి కంటి అపరేషన్‌లు అవసరమని కావడముతో వారికి నంద్యాల శాంతి రామ్ అసుప త్రి వాసగిరిదంపతులు సొంత ఖర్చులతో అపరేషన్ చేయించి వారికి కంటి అద్దాలు కూడా ఉచితంగా అందించడానికి ఏర్పాట్లు చేశారు వైద్య పరీక్షలు చేపసిన వారందరికి మందుల ఉచితంగా అందించారు. ఈసందర్బముగా ఏర్పాట్లు చేసిన సమావేషములో రాష్ట్ర మైనరు ఇరిగేషన్ చైర్మన్ కర్రగిరిజ మాట్లాడుతూ సేవ చేయడానికి ముందుకు వచ్చి 10 సంత్సరాలుగా పేదల సేవలో తరిస్తున్న వాసగిరి దంపతులు దన్యజీవులన్నారు. దేవుడు ఇచ్చిన మానవ జన్మలో ఎంత డబ్బులు సంపాదించామనేది కాకుండ ఎంత మందికి సేవలు అందించామనేది ముఖ్యమని చెప్పారు.అలాంటి జీవితామును ఇక్కడ వాసగిరి దంపతులు చేస్తున్నారని చెప్పారు. అందుకే వారి జీవితము అంతా పేదల సేవలో కొనసాగాలని చెప్పారు. అనంతరము వైసిపి అదికారప్రతినిధి



మాట్లాడుతూ2013లో ట్రస్టును ప్రారంబించి మద్యలో కరోనా వల్ల రెండు సంవత్సరాలు సేవల చేయలేక పోయిన తిరిగి సేవా కార్యక్రమాలను ప్రారింబించిన మా సోదరుడు లాయరు బాబు దంపతులు అబినందనీయులని చెప్పారు. డాక్టరు మాదవిలత మాట్లాడుతూ కంటి వెలుగు కింద చేపట్టిన ఈ కార్యక్రమము ఇది మూడ ఫేస్ అన్నారు. అనంతరరము లాయరు బాబు మాట్లాడుతూ మేము చేస్తున్న ఈ సేవ ఎలాంటి రాజకీయా లకు సంబందము లేదని కేవలము సేవా దృర్పదముతోనే చేస్తున్నామని ఇ ంకా చేస్తాము అన్నారు.అలాగే మేము చేపట్టి అన్ని కార్యక్రమాలు సెంట్ జోషఫ్ పాఠశాల్లో చేస్తామని చెప్పారు. వాసగిరి శోబారాణి మాట్లాడుతూ మాకు మా అత్తగారి వల్ల సంక్రమించిన అస్థిని విక్రయించగా వచ్చిదబ్బులను బ్యాంకులో డిపాజిట్ చేస్తే ఇచ్చిన వడ్డీ డబ్బులతో 10సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఇన్నరువీల క్లబ్ అద్యశ్రీకాలు సెక్రటరీ, బార్ అసోసియేషన్ అద్యక్షులు కాశీం, అరికట్ల మల్లికార్జునరెడ్డి రమేస్ తదితరులు పాల్గొన్నారు.

## పకృతి వైపరిత్యాలతో నష్టపోయిన రైతులకు మా ప్రభుత్వం కొండంత అండ-చైర్మన్

**నంద్యాల, జూలై 8,ప్రభాతవార్తప్రతినిధి :** పకృతి వైపరిత్యాల వల్ల పంటలు నష్ట పోయిన రైతులకు ఏ క్రాపుకు అ క్రాపులోనే నష్టపరిహారము అందిస్తు రైతులకు కొండంత అండగా నిలుస్తున్నామని ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. రైతు దినోత్సవమును పురస్కరించుకుని అనంతపురము జిల్లాలోని కళ్యాణదుర్గంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు ఉచిత భీమాపరిహారమును బటన్ నొక్కి ప్రారంబించారు. దీనికి నంద్యాల వైయస్అర్ సెంటినరీ హాలు నందు జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి,ఎమ్మెల్సీ ఇసాకుబాష, వ్యవసాయ మండలి చైర్మన్ భరత్‌కుమారరెడ్డి జిల్లా వ్యవసాయఅదికారి మోహన్‌రావు, తదితరులు వీక్షించారు అనంతరము ఉచిత పంట బీమా పథకము ద్వారా 49637మంది మందిరైతులకు రూ46.67 కోట్ల భీమా చెక్‌ను వారు అందించారు. ఈ సందర్బముగా ఏర్పాట్లు చేసిన సమావేషములో చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ ఉచిత పంట భీమా ద్వారా 2022ఖరీప్ పంట నష్టపోయిన రాష్ట్రంలోని 1020లక్షల మంది రైతన్నలకు ఈ ఖరీప్ ప్రారంభములోనే రూ 1117.21కోట్ల బీమాను సియం బటన్ నొక్కారని చెప్పారు.పంటల భీమా నాల్గువ ఏడాది కూడా 49637మంది రైతులకు రూ 46.67కోట్ల భీమా పరిహారము అందిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని అళ్లగడ్డ నియోజక వర్గంలో 5238 మంది రైతులకు రూ 10.24 కోట్లు బనగానప ల్లెలో 1548 మంది రైతులకు 3.65కోట్లు.డోన్‌లో 21889 మంది రైతులకు 15.08 కోట్లు నందికో ట్కూరులో 14479మంది రైతులకు రూ10.37కోట్లు, నంద్యాలలో 1510మంది రైతులకు రూ 1.99 కోట్లుపాణ్యంలో 3232 మంది రైతులకు రూ 4.28కోట్లుశ్రీశైలంలో ౹741 మంది రైతులకు రూ 1.04 కోట్లు వెరసి 4937మంది రైతులకు గాను రూ 46.67కోట్లు పరిహారము జమ చేశామని పాపిరెడ్డి చెప్పారు.

## రైతుబరోసా కేంద్రాలలో ఘనంగా రైతు దినోత్సవం

**పగిడ్యాల, జూలై 8,ప్రభాతవార్త :** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరెడ్డి జయంతి పురస్కరించుకుని రైతు బరోసా కేంద్రాలలో శనివారం రైతు దినోత్సవం నిర్వహించారు. వైఎస్అర్ చిత్రపటానికి పూలమాలేవుసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న, వైకాపా నాయకులు పల్లె సత్యానారాయణరెడ్డి, భూషిరెడ్డి, బాబురెడ్డి, రైతులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని నెహ్రూనగర్, కొత్తముచ్చుమర్రి, పాతముచ్చుమర్రి, పగిడ్యాల, లక్ష్మాపురం, సంకిరేణిపల్లె , గణపురం గ్రామాల్లోని రైతు బరోసా కేంద్రాలలో రైతు దినోత్స వం నిర్వహించి వైఎస్అర్ చిత్రపటానికి పూలమాలలువేసి జయంతివేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయసహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## చల్లా కుటుంబంలో మళ్లీ విబేధాలు

(మొదటి పేజీ తరువాయి) తెలియజేశారు.దీంతో చల్లా శ్రీలక్ష్మి వర్గీయులు కుటుంబాన్ని కించపరిచే విధంగా మాట్లాడలేదని ప్రజల తరుపున ప్రజా సమస్యలను ప్రశ్నించామని వారు తెలియజేశారు.దీంతో శనివారం చల్లా పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ జయంతి సందర్భంగా ఇరువర్గాలు జయంతి వేడుకలలో పాల్గొంటుండగా ఇరువర్గాల మధ్య గొడవలు ఏర్పడి కుటుంబంలో విబేధాలు తలెత్తాయి.ఉమ్మడి కర్నూలు జిల్లాలో చల్లా కుటుంబం ఎంతో ప్రఖ్యాతి గాంచింది.కాని ఇప్పుడు చల్లా కుటుంబంలో విబేధాలు తలెత్తడంతో జిల్లా మొత్తం చర్చనీయాంశమైంది.గత కొద్ది కాలం నుండి ఇరువర్గాల మధ్య ఆధిపత్యపోరు కొనసాగుతుంది.అయితే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చల్లా కుటుంబానికి కాకుండా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరొకరికి సీటు కేటాయించారు.ఈ క్రమంలోనే చల్లా శ్రీలక్ష్మి ఇంటి ఎదురుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అలాగే చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి కూడా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.దీంతో ఇరువర్గాలు నిత్యం గొడవలకు దిగుతూ ఉన్నాయి.

## గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంవైఖరితో విద్యార్థినీల తీవ్రఅస్వస్థలు

(మొదటి పేజీ తరువాయి) తూరప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థినీలు, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేసిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలనీ వారు డిమాండ్ చేశారు. లేనిచో సిపిఎం పార్టీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున అందోళన చేపడతామనీ వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు, వారి తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

## ఈనెల 12న తులసిరెడ్డి టిడిపిలోకి చేరిక

(మొదటి పేజీ తరువాయి) దీంతో తులసిరెడ్డి అభిమానుల కోరిక మేరకు టిడిపిలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఈవిషయాన్ని టిడిపి పార్టీ అదిష్టానం దృష్టికి రావడంతో తులసిరెడ్డిని పార్టీలో చేర్చుకునేందుకు పచ్చ జెండా ఊపారు. ఈక్రమంలో ఉత్కంఠకు తెరదించుతూ ఈనెల 12న తులసిరెడ్డి టిడిపిలో చేరిక ఖరారు అయింది.

## గిట్టని వారు పెట్రోల్ బంకుపై తప్పుడు ఆరోపణలు

**మద్దికెర,జూలై 8,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కన ఉన్నటువంటి భారత్ పెట్రోలియంలో మోసాలు జరుగుతున్నాయని వార్తలు రాయడం అవాస్తవమని ఎవరో గిట్టరి వారు తప్పుడు ఆరోపణలు చేశారని పెట్రోల్ బంకు సబ్ డీలర్ మహేంద్ర అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వాహనాలు మరమత్తులు చేయించుకోకుండ మైలేజ్ రావడం లేదంటే ఎలా.. రెండ్రోజుల క్రితం ఒక వాహనదారుడు పెట్రోల్ బంకులో మోసాలు జరుగుతున్నాయని పత్రికల్లో తప్పుగా రాయించినట్లు మేము భావిస్తున్నామన్నారు. పెట్రోల్ వేయించుకునేటప్పుడు వాహనదారుడు మీటర్ వైపు చూడకుండ మమ్మల్ని తప్పుపట్టడం భావ్యం కాదన్నారు. ఉన్నతస్థాయి అధికారుల అనుమతులతోనే పెట్రోల్‌బంకు నిర్వహణ జరుగుతుందన్నారు. ఫైర్ సేఫ్టీ,వాహనదారులకు టాయిలెట్స్ కూడా ఉన్నాయన్నారు. రూ.200లు పెట్రోల్ వేయించుకుని రూ.300లు వేయించానని విలేకర్లకు వాహనదారుడు తప్పుడు సమాచారం ఇచ్చాడన్నారు. భవిష్యత్తులో పెట్రోల్ బంకుపై తప్పుడు సమాచారం తెలిపిన వారిపై ఫిర్యాదు చేస్తామని మహేంద్ర తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**దేవనకొండ,జూలై 8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్బంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ముందుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైసిపి రాష్ట్ర నాయకులు శ్రీశైలం అసెంబ్లీ పరిశీలకులు తెర్నేకల్ సురేందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ వైఎస్సార్ రైతుల సాగుకు ఉచిత విద్యుత్ ఇచ్చి రైతుల జీవితాలను మార్చిన మహనీయుడు అన్నారు. రాజశేఖర్‌రెడ్డి వ్యవసాయాన్ని రైతులకు పండుగలా చేశారన్నారు. ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి పేద ప్రజలకు దేవుడుగా మారారన్నారు. ఈ వైద్యశిబిరానికి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ్‌కుమార్, మండల కన్వినర్ మల్లికార్జున,మాజీ కెడిసిసి డైరెక్టర్ దాసరి లుముంబా,ఎంపిటిసి నామాల శ్రీనివాసులు,వైసిపి సీనియర్ నాయకులు మధుసూదన్‌రెడ్డి,శేషాద్రి రెడ్డి,మాజీ ఎంపిటిసిలు చాప ఈరన్న,వాల్మీకి రాఘవేంద్ర,పులి నరేష్,వైసిపి నాయకులు దుమ్ము హనుమంతు, గడ్డం నాగరాజు,బడేసాహెబ్,బొబ్బే భూసి మల్లేష్,లింగన్న,నాగన్న,ఏసేప్,రాజు తదితరులున్నారు.

## ప్రభుత్వ స్థలం ఆక్రమణ :-అడ్డుకున్న పోలీసులు

**కల్లుదేవకుంట(మంత్రాలయం),జూలై 8,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని శనివారం ఆక్రమించారు.గ్రామంలోని స.నం 42లో గురురాఘవేంద్ర ప్రాజెక్ట్‌లో భాగంగా తుంగభద్ర దిగువ కాలువ జలవనరుల శాఖలో పనిచేస్తున్న లస్కర్‌లకు ప్రభుత్వం క్వార్టర్ ్ర నిర్మించింది.ఇందులో సుమారు 40 సెంట్ల ప్రభుత్వ స్థలం మిగిలి ఉంది.అయితే గ్రామానికి చెందిన కురువ రామలింగడు,రామ్‌మోహన్,విజయ్ అనే ముగ్గురు వ్యక్తులు ఈ స్థలంలో అధికారుల అనుమతులు లేకుండా ఆక్రమించడానికి బండలు పాతారు.సమాచారం తెలుసుకున్న మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్‌రాజు స్థలం వద్దకు చేరుకొని ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాకుండా అడ్డుకున్నారు.మండల తహశిల్దార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణకు గురికాకుండా చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ప్రజల గుండెచప్పుడు వైఎస్సార్....

ఫోటో నం. 08 మిడుతూరు 01. జయంతి సందర్బంగా కేకు కట్ చేస్తున్న నాయకులు

**మిడుతూరు, జూలై08, ప్రభాతవార్త ;** దివంగత మహానేత డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెచప్పుడుగా అందరి జీవితాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నాడని జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తమ్మిడల నాగతులసిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వచిన్న మల్లారెడ్డిలు అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్బంగా పీరుసాహెబ్‌పేట సొసైటీ చైర్మన్ తమ్మిడల నాగతులసిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సొసైటీ ఆవరణలో ప్రజ్వాతినిధులు, నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్నివర్గాల అభ్యున్నతికై అహర్నిశలు కష్టపడి అందరి మేలు కోరే నాయకుడు వైఎస్సా ్ ఆని చెప్పారు. వైఎస్సార్ హయాంలో రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా రైతులకు ఉచిత 108 అంబులెన్స్ సేవలు, ఆరోగ్యశ్రీలతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించిన మహానాయకుడని చెప్పారు. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమం కోసం వైఎస్సార్ అహర్నిశలు శ్రమించాడన్నారు. ఈయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, ఉప మండల అధ్యక్షుడు తుపాకుల నభిరసూల్, దేవాలయ గాలిగోపుర అభివృద్ధి కమిటీ చైర్మన్ బన్నూరు నాగిరెడ్డి, ఉప సర్పంచ్ తువ్వా లోకేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పేరెడ్డి వెంకటరామిరెడ్డి, కైప శ్రీధర్‌రెడ్డి, చిన్నపుల్లారెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, సుంకేసుల రాముడు, వెంకటేశ్వర్లు, దాసి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ హరిసర్వోత్తమరెడ్డి, రవికుమార్, పుల్లయ్య, నవదల్లి, గుల్జార్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే జనరంజక పాలన

**చాగలమర్రి,జూలై8,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో జనరంజక పాలన సాగుతుందని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు.శనివారం చాగలమర్రి పట్టణంలోని 5వ సచివాలయం పరిధిలోని గుంటపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ బాబులాల్,ఎంపిపి వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలు,నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేకు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పలువురు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోహేల్,మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,మండల కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం,సింగిల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి,మార్కెట్‌యార్డు డైరెక్టర్ జావీద్,ఎంపిటిసిలు లక్ష్మిరెడ్డి,ఫయాజ్,నాయకులు గణేష్‌రెడ్డి,చక్రంబీడీ షబ్బీర్,బురానుద్దీన్,ఆర్ఎస్ఎస్ రమణ,వెంకటరమణ,నాగేంద్ర,ఐడియా బాబు,మదార్‌వలి,బికారి,టోపి బాషా,ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి,ముల్లా ఖాదర్ బాషా,ఎంపిడివో మహబూబ్ దౌలా,డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్,ఈఓఆర్డీ సుదర్శన్‌రావు,ఏఈ షాజహాన్,సచివాలయసిబ్బంది, కన్వీనర్లు,గృహసారథులు, వలంటీర్లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు మర్చిపోలేనివి..!

**ఆలూరు రూరల్,జూలై 8,ప్రభాతవార్త :** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు మర్చిపోలేనివని ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ అన్నారు. ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి గ్రామంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేమని ఆయన ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.

**ఆరోగ్యశ్రీ సృష్టికర్త వైఎస్సార్ : జడ్‌పిటిసి విరుపాక్షి** ఆరోగ్యశ్రీ సృష్టికర్త వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి అన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి గ్రామంలో ఎలిమెంట్రీ స్కూల్ దగ్గర గుండెకు సంబంధించి మెడికల్ క్యాంపును జడ్‌పిటిసి విరుపాక్షి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్బంగా కేక్‌కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్బంగా జడ్‌పిటిసి విరుపాక్షి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ సృష్టికర్త అయినందున ఆయన జయంతి రోజున మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జడ్‌పిటిసి విరుపాక్షి పేదప్రజల మీద చూపిస్తున్న ప్రేమ హర్షించదగ్గ విషయమని గ్రామపెద్దలు సంతోషం వ్యక్తం చేశారు. అంతకుముందు వైఎస్సార్ జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్స్‌కు పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరు చేయాలి

**ఆదోని రూరల్,జూలై 8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల(గ్రీన్ అంబాసిడర్స్)కు వేతనాలు చెల్లించాలని సిఐటియు మండల ఉపాధ్యక్షులు బి తిక్కప్ప,డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు చిరంజీవిలు డిమాండ్ చేశారు. శనివారం పెద్దహరివాణం కార్మికుల సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కొన్ని నెలలకుపైగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ అధికారి కూడా మా గురించి ఆలోచించడం లేదని,జీతాలు అడిగినా పట్టించుకునేనాథుడే కరువయ్యారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అబ్బాస్,భాషా, పంచాయతీ కార్మికులు డ్రైవర్ రాముడు,వీరేష్,లోకప్ప,రమేష్,గర్జప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహానేతకు ఘన నివాళులు

### -ఘనంగా వైఎస్సాఅర్ 74వ జయంతి వేడుకలు

**వెలుగోడు,జూలై8,ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్మయంగా స్థానం పొందిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ప్రజాప్రతినిధులు, ప్రజలు, వైకాపా నాయకులు శనివారం ఘన నివాళులు అర్పించారు. వెలుగోడు పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వెలుగోడు పట్టణంలోని ప్రధాన సెంటర్, గుర్రం పేట లో ఉన్న వైఎస్అర్ విగ్రహాలకు వెలుగోడు సర్పంచ్ వేల్పుల జయపాల్, ఎంపీపీ లాలం రమేష్, సింగిల్ విండో చైర్మన్ నాగేశ్వరరెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీలు శంకర్‌నాయక్, నసురుద్దీన్,రాజేష్, నాయకులు రాంమోహన్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, ష ంషీర్‌అలి, రైతు సంఘం అధ్యక్షులు వెంకటరమణ, మహ్మమద్‌ఖాన్, రఘుస్వామిరెడ్డి, గోవర్ధన్,శ్రీనివాసులు, బాషా, మధు, రామచంద్రుడు,నాగరాజులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే బోయరేవుల గ్రామంలో మాజీ సర్పంచ్ ముంతల విజయభాస్కర్‌రెడ్డి, మోతుకూరులో మాజీ సర్పంచ్ నాగేశ్వరరెడ్డి, సుదర్శన్‌లు వైఎస్సాఅర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర ్బంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా కేవలం 5 సంవత్సరాల 3నెలల పరిపాలను అయన ప్రవేశ పెట్టిన పథకాలు, పనులు సంవత్సరాలు గడిచిన నేటికి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. అయన తనయుడు అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి అడుగులో నడుస్తూ అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి చేరవేస్తున్నారన్నారు. శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రతి నిత్యం ప్రజల శ్రేయసు కోసం ఎంతో శ్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికలలో వైకాసా ఘన విజయ సాధించడం ఖయమన్నారు.

## ప్రసన్న లక్ష్మీకి న్యాయం చేయాలి

**నంద్యాల హాస్పటల్, జూలై 8, ప్రభాతవార్త:** గోస్పాడు మండలం కస్తూరిబా పాఠశాలలో 7వ తరగతి చదువుకుంటున్న అమ్మాయికి ఏదో తెలియని విషపురుగు కుట్టడంతో పాఠశాల సిబ్బంది గోస్పాడులోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి నామమాత్రంగా చూపించారు. అయితే అమ్మాయి పరిస్థితి విషమించిదని తెలుసుకొని తల్లిదండ్రులను పిలిపించుకొని అమ్మాయిని వారికి అప్పగించి మీచావు మీరుచావండి అని పాఠశాల యాజమాన్యం చేతులు దులుపుకుందని దళిత హక్కుల పోరాట సమితి నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇ చెన్నయ్య, కొమ్ము ప్రభాకర్‌లు మండిపడ్డారు. అసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రసన్నలక్ష్మీని వారు పరామర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రసన్న లక్ష్మీపై నిర్లక్ష్యం చూపిన కస్తూరిబా ప్రిన్సిపాల్ సునీతను సస్పెండ్ చేయాలని, పాఠశాల సిబ్బందిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విషపురుగు కుట్టినచోట కాలుకు మూడు వేళ్ళకు బొబ్బలురావడంతో హుటాహుటిన నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఏమాత్రం స్పందించకుండా ఒక దళితబిడ్డ అని చిన ్నచూపుతో పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే లక్ష్మీప్రసన్నకు మెరుగైన చికిత్సను అందించి అమ్మాయి కోలుకునేవరకు పాఠశాల యాజమాన్యం చూపించాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రజల్లో వైఎస్సార్ చిరస్మరణీయుడు

### - వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి

**బనగానపల్లె,జూలై8,ప్రభాతవార్త:** పేద ప్రజల గుండెల్లో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎప్పటికి నిలిచిపోయే చిరస్మరణీయుడని వైఎస్సారసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి అన్నారు.మహానేత స్వర్గీయ డాక్టర్ వైఎస్సార్ 74వ జయంతిని పురస్కరించుకుని బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో గుండం శేషిరెడ్డి,వైసీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులరి ్పంచారు.ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని ఆయన ఆశయ సాధన కోసం ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన పేర్కొన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి,గుండం భాస్కర్‌రెడ్డి,ఎస్‌వీఆర్ విద్యాసంస్థల అధినేత శనివారపు వెంకట్రామిరెడ్డి,సచివాలయ కన్వీనర్ వెంకటసుబ్బారెడ్డి,మండ్ల భూపాల్‌రెడ్డి,కాటసాని పుల్లారెడ్డి,సచివాయ కన్వీనర్ వడ్డె వెంకటేష్,తెలుగు వెంకటగురవయ్య,జగదీశ్వరరెడ్డి,వైసీపీ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో ఘనంగా వైయస్ఆర్ జయంతి వేడుకలు

**గోనెగండ్ల జూలై 8 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని వైయస్ఆర్ విగ్రహనికి స్థానిక వైకాపా మండల యూత్ అధ్యక్షుడు బందెనవాజ్,మండల కన్వీనర్ గోవింద్,పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు.మండల పరిధిలో గాజులదిన్నె గ్రామంలోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో వైయస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.గాజులదిన్నె సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి,మాజీ ముఖ్యమంత్రి మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.అనంతరం బందెనవాజ్, మాట్లాడుతూ మహానేత 74వ జన్మదిన సందర్బంగా ఆయన చేసిన పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఆయన ముఖ్యమంత్రి గా పనిచేసే సమయంలో పంటలు సమృద్ధిగా పండేవని మరళ ఇప్పుడు ఆ నాయకుని కుమారుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి సమయంలో మరళ పంటలు సమృద్ధిగా పడటం చాలా సంతోషమని అన్నారు. ఇటువంటి నాయకులు ఎల్లప్పుడు ముఖ్యమంత్రిగానే కొనసాగాలని అన్నారు.మండలంలో అన్ని గ్రామ సచివాలయాలలో వైయస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరుకున్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కౌలుట్లయ్యస్వామి,నాగప్ప, బగిలి రఫి,చికెన్ రాజా,వెంకటేశ్వర్లు,కడప్పల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే భవిష్యత్తుకు భరోసా -జయసూర్య

**జూపాడుబంగ్లా, జూలై 8, ప్రభాతవార్త :** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా ఉంటుందని నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జ్ జయసూర్య అన్నారు. మండలంలోని తూడిచెర్ల మజరా గ్రామమైన కనకయ్యకొట్టాల్లో టిడిపి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం భవిష్యత్తుకు భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఇంటింటికి వెళ్లి టిడిపి భవిష్యత్తుకు భరోసా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా జయసూర్య మాట్లాడుతూ నందికొట్కూరు టికెట్ తనకే వస్తుందని, తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. శివానందరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో టిడిపీ జెండా ఎగరువేసి కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపడం జరుగు తుందన్నారు.జగన్‌రెడ్డి అరాచక పాలనతో ప్రజలకు రక్షణ కరువైందన్నారు. 5 కోట్ల మంది ప్రజల భవితకు భరోసా ఇచ్చే విధంగా బాబు ఆరు గ్యారెంటీ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. నారా లోకేష్ పాదయాత్రకు విశేష స్పందన లభిస్తోందన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు పార్టీ అండగా వుంటుందన్నారు. ఈ సందర్బంగా మండల కన్వీనర్ వెంకటేశ్వర్ల యాదవ్ మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500లు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు , మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం, యుగళం నిధి కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20 వేలు ఆర్థిక సాయం వంటి హామీలతో వైసిపిలో వణుకు పట్టిందన్నారు. టిడిపి నాయకులు మోహన్‌రెడ్డి, గిరీశ్వరరెడ్డి,కడియం సురేష్ బాబు, వేణుగోపాల్, కాగుల శంకర్, సంపత్ కుమార్,నాగేంద్రగౌడు, శివరామిరెడ్డి, రమణారెడ్డి,, వేణు గోపాల్‌రెడ్డి, గురవయ్య, పలుచాని మహేశ్వరరెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులు త్వరగా పూర్తి చేయాలి

**ఆదోని రూరల్,జూలై 8,ప్రభాతవార్త :** పట్టణంలో మున్సిపల్,నెహ్రూమెమోరియల్ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను త్వరగా పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని మున్సిపల్,నెహ్రూమెమోరియల్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను ఎస్ఎఫ్ఐ బృందం పరిశీలించింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పనులు పూర్తికాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు భరత్ కుమార్,నాయకులు నాగరాజు,గణేష్,శశిధర్, తరుణ్,పవన్,రాజు తదితరులున్నారు.

## ప్రజల మదిలో నిలిచిన మహానేత వైఎస్సార్...

**కౌతాళం, జూలై08, ప్రభాతవార్త ;** దివంగత మహానేత డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెచప్పుడుగా అందరి మనసులో నిలిచాడని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లద్ ఆచారి అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్బంగా శనివారం మండలకేంద్రమైన కౌతాళంలోని వైఎస్సార్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు సమక్షంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్నివర్గాల అభ్యున్నతికై అహర్నిశలు కష్టపడి అందరి మేలు కోరే నాయకుడు వైఎస్సా ్ ఆని చెప్పారు. వైఎస్సార్ హయాంలో రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా రైతులకు ఉచిత 108 అంబులెన్స్ సేవలు, ఆరోగ్యశ్రీలతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించిన మహానాయకుడని చెప్పారు. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమం కోసం వైఎస్సార్ అహర్నిశలు శ్రమించాడన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్‌దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, మాజీ ఎంపీటీసీ చౌదరిబసవ, వడ్డడ రామన్న, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, మాజీ ఉప సర్పంచ్ ఉమాపతి, మాజీ సరపం ంచ్ అవతారం, సమద్, భీమేష్, రాజమ్మద్, వీరేష్, బంటకుంట ఈరన్న, వార్డు మెంబర్ రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళులు

**ఆదోని రూరల్,జూలై 8,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళులర్పించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బోయ నీలకంఠప్ప,పట్టణ కార్యనిర్వహణ అధ్యక్షులు దిలీప్‌దోకలు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి అభివృద్ది మరియు సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిన మహానేత అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజలకు ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై మారుతిరావు,పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి సాయినాథ్,యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్,శ్రీనిత్,సహాయ కార్యదర్శులు నిసార్ అహ్మద్,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## విషపురుగు కాటుకు గురైన విద్యార్థినికి న్యాయం చేయాలి

**నంద్యాల టెక్కె, జులై 08, ప్రభాతవార్త:** విషపురుగు కాటుకు గురైన గోస్పాడు మండల కస్తూరిబా పాఠశాల విద్యార్థిని లక్ష్మీప్రసన్నకి న్యాయం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లక్ష్మీప్రసన్నను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా డీహెచ్‌పీఎస్ అధ్యక్ష కార్యదర్శులు ఇ.చెన్నయ్య, కొమ్ము ప్రభాకర్‌లు మాట్లాడుతూ కస్తూరిబా పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న దళిత విద్యార్థిని లక్ష్మీప్రసన్నకు విషపురుగు కుట్టడంతో పాఠశాల ఏఓ, సిబ్బంది గోస్పాడు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి నామమాత్రంగా చికిత్స అందించి తల్లిదండ్రులను పిలిపించి వారికి అప్పగించి చేతులు దులుపుకున్నారని వారు మండిపడ్డారు. మరుసటి రోజు నుండి విద్యార్థిని కాలు దగ్గర ఇన్‌ఫెక్షన్ అయి పరిస్థితి విషమించడంతో తల్లిదండ్రులు హుటాహుటిన నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. దళిత బిడ్డ లక్ష్మీప్రసన్నకు ఇంత జరిగినా పాఠశాల ప్రిన్సిపాల్ ఏ మాత్రం స్పందించకుండా ఉండడం దుర్మార్గ చర్య అని లక్ష్మీప్రసన్న పూర్తిగా కోలుకునేంతవరకు మెరుగైన చికిత్స అందించేలా పాఠశాల యాజమాన్యమే బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు.

## పాత్రికేయుడు కుటుంబాన్ని పరామర్శించిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

### --నాగయ్య కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసహాయం అందజేత



**వెల్దుర్తి,జులై8,ప్రభాతవార్త :** క్రిష్ణగిరి మండలంలో చాలా సంవత్సరాలుగా పాత్రికేయునిగా పనిచేస్తూ విశిష్ట సేవలు అందించి ప్రజల మన్ననలు పొందిన వెల్దుర్తికి చెందిన నాగయ్య ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు.ఈ విషయం తెలుసుకున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు శనివారం క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డితో కలిసి ఆమె వెల్దుర్తికి చేరుకున్నారు.అల్లీపీరా భజన మందిరం సమీపంలో నివాసముంటున్న నాగయ్య ఇంటికి వెళ్లి అతని కుటుంబసభ్యులను ఎమ్మెల్యే శ్రీదేవి ఎంపిపితో కలిసి పరామర్శించి వారికి తమ వంతుగా రూ.10వేలు ఆర్థికసహాయాన్ని అందించారు.మీ కటుంబానికి అండగా ఉంటానని వారికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఏ కష్టమొచ్చిన తనకు ఫోన్ చేయాలని ఆమె కుటుంబసభ్యులకు సూచించారు.

